# 'జీవ యాత్ర'

బాలాజీ

బొంబాయి రైలు మద్రాసు చేరుకొంటున్నది. షా వ్రాసిన పదహారు స్కెచ్చెస్ చదువుతున్నాను. షా గొంతుక గంభీరంగా పెట్టి "నాకు మనుష్యులంటేనే భయం" అన్నాడు. భయాన్ని అంత గంభీరంగా మహాకవే ఉచ్చరించగలిగాడు.

"సింహం బోనులో నిలుచుని దానితో చెలగాటమాడే మానవుడు మనకంటే ఎంతో సురక్షితంగా ఉంటాడు. కుల మత వైషమ్యాలతో నెత్తురు తాగే ఈ గూండాలకంటే ఆ సింహమే ఎంతో నయం." తల పైకెత్తాను. ఇంతటి ఉత్తేజకరమైన భావాలను గట్టిగా గాలి పీల్చకుండా అవగాహన చేసుకోవడం కష్టం. ఆవడిస్టేషన్లో కాందిశీకులు మిఠాయిలు అమ్ముతున్నారు. ఒక్క భాషకాదు, ఒక్క వేషం కాదు. 'కాందిశీ' అనుకొంటూ వచ్చిన వాళ్ళకు ఏకసంస్కృతి తెలా వస్తుంది? షా జీవితసారాన్ని బొట్లుబొట్లుగామాటల్లోపొదిగి అంటుంటాడు. షా రుద్ధంగా "బోనులో సింహం ఆకలి తీరింతర్వాత ఒక్క ప్రాణినైనా ముట్టుకోదు. ఈ కసాయి మనుషుల నెత్తురు దాహానికిమాత్రం అంతే లేదు" అని వాపోతున్నాడు. కవులు కన్నీరు కార్చారు, అగ్నికణాలను వర్షించారు. లాభం? ప్రపంచం కత్తికి కలానికీకూడా లొంగడం మానేసింది.

కళ్ళను పుస్తకంలో పూడ్చేశాను. శబ్దమైంది. ఒకవైపున రైల్వే ఉద్యోగి మిఠాయి అమ్మే ఓ కాందిశీకుణ్ణి తన్ని తరిమేస్తున్నాడు. మరో వైపున ఓ అరవకుర్రాడు రైల్వే ఉద్యోగిని చూస్తూ హాసిస్తూ కాఫీ అమ్మేస్తున్నాడు. ఈ రైల్వే జీవులు దినానికి ఓ రెండు కప్పుల కాఫీతో తృప్తిపడతాయి. కాందిశీకుడి కీవిషయం ఏం తెలుసు? ఐనా ఆ విప్పరమెంట్ల వ్యాపారంలో వచ్చే లక్షల కిదొకటే తక్కువ.

షా మరీ ఘాటుగా ఉండడంవల్ల మూసిపెట్టాను. ఎదురుగా కూర్చున్న మార్వాడీ లలన బత్తాయిపండ్ల పిప్పిని సరాసరి నా పైజామా మడతల్లో విసర్జిస్తున్నది. మార్వాడీ షావుకారు స్పెన్సరు చుట్ట తాగుతున్నాడు. మావాడు "ఒరే అబ్బాయ్! చెరో వందరూపాయ లిచ్చేట్టయితే ఆమె ఉమ్మేసే బత్తాయి గింజలు గ్రహించటానికి నువ్వు, అతగాడు రాల్చే చుట్టనుసి పోగుచెయ్యడానికి నేనూ దోసిలిపట్టి నిలుచోమట్రా!" అన్నాడు. మావాడు జీవితాన్ని ఆర్థిక కోణంలో సార్థకదృష్టితో సాధిస్తాడు.

మావేపు వెర్రిచూపులు చూస్తున్న అయ్యరుసతి పెద్ద కుంకుమరేఖతో, అమాయకపు వాలకంతో రైలుపెట్టెలోని స్త్రీ జనానికి గృహిణీత్వాన్ని గుండెల్లో మలుస్తున్నది. బండి మద్రాసు సెంట్రల్లో ఆగింది. మా కంపార్టుమెంటును ఇంగ్లండనుకొని వీరవిహారం చేసిన యాంగ్లో ఇండియన్ చేడియను ప్రియుడు కలుసుకొన్నాడు. కొంపదీసి ప్లాట్‌ఫారాన్ని యూరప్ అనుకొని తన్మయస్థితులై తన్మయావస్థలో ఆలింగన చుంబనాలు ప్రారంభిస్తారేమోనని మావాడు నన్ను చెరచెరా లాక్కొని వచ్చేశాడు.

సెంట్రల్లో ఉండే మాడరన్ కేఫ్‌లో కప్పు కాఫీ హావలాట. మింగుడుపడని కాఫీని మింగేసి యిదేమిటని మా వాణ్ణి చూశాను. "గాంధీ టోపీరా తమ్ముడూ!" అన్నాడు. కిక్కురుమనకుండా బస్సులో కూర్చొన్నా. మా వాడు "చీర్ యూ" అని చిక్కగా నవ్వి రంగంలోంచి తప్పుకున్నాడు. నా వెనకాలే ఓ కాలేజీ భామామణి బస్సెక్కింది. చోటులేక నిలుచుని "సీటు నా జన్మహక్కు" అనేట్టు చూచింది. మనకు ఈ ఆశ్రమంలో వీళ్ళ ఆదరాభిమానాలు అంత అవసరం లేదు గనక వెకిలివేషాలకు అతీతమైన నాప

కాంతి విగ్రహం మైపోయాను. "మరీ యింత మొద్దుశరహం ఐతే యేలా" అని ముఖకవళికలు మార్చింది. "నువ్వు మానవుడివి (మగవాడివి) కావూ? నీకు హృదయం లేదూ? కరుణ లేదూ" లాంటి సినిమా ప్రశ్నలు ఆమె ముఖంలో క్షణాని కొక టగుపడ్డాయి. "ఈ విధ భరత నాట్యభంగిమలు ప్రదర్శిస్తుంటే చూడలేం" అని నేను ప్రజానీకాన్ని హెచ్చరించ బోయాను. ఇంతలో బస్సు ఆగింది. దిగవలసిన మధుర క్షణాలు ఆసన్నమయాయి.

బస్సు దిగి, యింత దేశం తిరిగి బాబాయ్‌గాడి కేమైనా పట్టుకవెళ్ళకపోతే బావుండదని బస్సో టోన్‌లో కేకు కొనేందుకు వెళ్ళాను. మా వాడు లేకపోయాడు. వాడికళ్ళయినా ఎరువు తీసుకుని చూసుండేవాణ్ణి. షో రూం అంత రమ్యంగా ఉంది. కావలసినవేవో తీసుకొని అవతలకొస్తే పొంతకుండంత కడుపు పూచిక పుల్లల్లాంటి కాళ్ళతో ఓకురోబివాడు చక్కగా షో రూం అద్దాల కానుకొని చల్లగా ముప్పైత్తుకొంటున్నాడు. జీవితాకాశంలో వెలుగు చీకట్లు ఈలా పోట్లాడతాయి కాబోలు. గుండెల్లో ఏదో భావాన్ని ఎవరో బకెట్లతో తోడేస్తున్నారు.

ఇంటికి వెళ్ళితే శ్రీమతి విశేషా లేమిటి అన్నది. ఈ ప్రశ్నకు జవాబు - బొంబాయిలో చీరలు బాగున్నాయనీ, మాంచిమంచి సిల్కులు అమ్ముతున్నారనీ, రకరకాల గాజులు రంగు రంగుల కుంకాలు బజార్లో దొరుకుతున్నాయనీ. కానీ నేను షాపుస్తకం పైనుంచీ బసోటో హోటలు వరకూ చూచిన దృశ్యాలను జటిల పదాలలో సంధించి శ్రీమతిపై కొదిలాను. శ్రీమతి మొహం ఎర్రబడింది.

"ఈ దినం రూపాయి పెట్టి పత్రిక కొంటే దాన్నిండా ఈ మాయగోలే. పుస్తకాలుకొనేది-పీనుగ పెంటలు, అస్థుల కటకట నినాదాలు, ఆకటిమంటల ఆరని అగ్నిహోత్రాలు, గుడ్డలు లేక సిగ్గు విడిచిన జీవాలు - ఈ ఘోరాలు చదవడానికేనా? ఈ అభ్యుదయ కవులకు బుద్ధుండ దక్కరలే? గీతగీతకి యేడుపేనా? పుస్తకాన్ని చెత్త డబ్బాలోకి విసిరి పారేశాను. అభ్యుదయం దాన్లో ప్రారంభించనీ అని. ఎందు కిలాంటి చెత్తా చెదారం రాయడం?" అని నిలదీసి అడిగేసింది.

మాసిన గడ్డానికి సబ్బు రాసుకొంటూ ఆలోచిస్తున్నాను. శ్రీమతికి నాలుగు అక్షరం ముక్కలు రాక వాటికవి చెడ్డాయనేగానీ ఆమె భావాలతో నేనే రాయడం సంభవిస్తే షాకన్నా ఘాటుగా సెటైర్సు రాసేవాణ్ణి. అవును మరి. వీళ్లను అభ్యుదయ రచయితలనేదానికన్నా కాపీయిస్టు లంటే సబబేమో! "వీధి మనిషి జీవితంలో సుఖమే లేదూ? ఒక్క క్షణమైనా వాడి బతుక్కి సంతోషం లేదూ? వాడికి నీ సాహిత్యం అందితేనే ఆకటిమంటల భీకర చిత్రణను చూచి యింకా కుంగిపోడూ? వాడి జీవితంలోని మధుర క్షణాలను జ్ఞాపకం తెచ్చి నువ్వూ మనిషివేనని వాడి కేనాడైనా చెప్పావా? వాడి సమస్యల పరిష్కారంకోసం నీ బుర్రలో ఒక్క అణువునైనా ఒక్కక్షణంకాలం వినియోగించావా?" లోతు గుండెల్లోనుండి నీతికంఠం గావురుగొంతుకతో పొలికేక పెట్టింది.

చీకటి పడింది. దీపాలు వెలిగించారు, సన్న జేశారు. శ్రీమతి ముఖాన కోపం జారిపోయి సరసం, రసం పొంగుతున్నాయి శ్రీమతి తల్లో మల్లెలు తెల్లగా పూసి యిల్లంతా వాసనలు చల్లుతున్నాయి.

"సుందర జీవితాసవము చొక్కపుదోసిలి నిండ నింపి" శ్రీమతి తెచ్చింది. తెల్లవారింది' దిన కార్యక్రమం ప్రారంభమైంది. సిల్కు టై కట్టుకొని. ఉడికులోకె కణతలకు రాసుకుని ఆఫీసులో ఆడ గుమాస్తా కెదురుగా కూర్చొంటే అర్జంటు ఫైలు "ఇదే లోకం. వెఱ్ఱిమాలోకమా!" అని వెకిలి నవ్వు నవ్వింది.

బతుకంతా ప్రతిరోజూ "మళ్లీ ఎప్పాటల్లె తెల్లారిపోతుంటే" విస్తుపోయి చూస్తున్నాను.